Y-77

# ENTRANCE EXAMINATIONS – 2020

## (Ph.D. Admissions - January 2021 Session)

## Ph.D. TELUGU

**Time : 2 hours** **Max. Marks: 70**

| **Hall Ticket No.** |
|---|
| |

**INSTRUCTIONS FOR THE CANDIDATE**

1. Write your Hall Ticket No. in the OMR Answer Sheet given to you. Also, write your Hall Ticket No. in the space provided above.

2. This Question paper consists of two parts : **Part – A** and **Part – B** contains with 35 Questions in each **Part.** OMR Answer sheet will be provided separately.

3. Each question carries **One mark** and there is **no negative marking.**

4. Answers are to be marked on the OMR Answer Sheet following the instructions provided thereon.

5. Please handover the **OMR Answer Sheet** at the end of the examination to the Invigilator. You may take the Question Paper after the examinations is over.

6. No additional sheet will be provided. Rough work can be done in the Question paper itself.

Ph.D. - 2021

## PART – A

1. భాషకు సంబంధించి 'NLP' అంటే?

A) National Library Program
B) National Language Program
C) Natural Language Process
D) National Language Process

2. సరైన వరుసను గుర్తించండి.

A) సమాస, తద్ధిత, క్రియా, కృదంత
B) తద్ధిత, క్రియా, కృదంత, సమాస
C) కృదంత, క్రియా, తద్ధిత, సమాస
D) తద్ధిత, క్రియా, సమాస, కృదంత

3. ప్రవేశకం నాటకంలో ఎక్కడ ప్రయుక్తమవుతుంది?

A) విష్కంభం తరువాత
B) మొదటి అంకానికి ముందు
C) చివరి అంకం తరువాత
D) రెండు అంకాల మధ్య

4. 'కృష్ణోదాహరణము' కావ్యకర్త?

A) అప్పకవి
B) తాళ్ళపాక పెదతిరుమలయ్య
C) చిత్రకవి పెద్దన
D) ఏనుగు లక్ష్మణకవి

5. 'ఆంధ్రవాచస్పత్యం' నిఘంటు నిర్మాణ కర్త?

A) చలమచర్ల రంగాచార్యులు
B) కొట్ర శ్యామలకామశాస్త్రి
C) అబ్బరాజు సూర్యనారాయణ
D) మామిడి వెంకయ్య

6. ఏది అకర్మక క్రియ?

A) తిను B) తిరుగు C) తాగు D) తిట్టు

7. 'మృచ్ఛకటికం' నాటకంలో చారుదత్తుడు.

A) ధీరోదాత్తుడు B) ధీరలలితుడు C) ధీరోద్ధతుడు D) ధీరశాంతుడు

8. కింది ప్రకటనలను గమనించండి.

i) అనుకరణాత్మకమైన కళలూ, కవిత్వమూ అశాశ్వతాలను శాశ్వతాలుగా చూపుతాయని, ప్లేటో వాటికి తన ఆదర్శ రాజ్యంలో స్థానం లేదన్నాడు.

ii) ప్లేటో గద్యరచన చాలా కవితాత్మకంగా, హృద్యంగా ఉంటుందని కొంతమంది పండితులు అన్నారు.

iii) ప్లేటోకి సాహిత్యం అంటే ఇష్టం లేదు.

iv) ప్లేటోకి సౌందర్య పిపాస కన్నా, ధర్మవర్తనం ముఖ్యమైంది.

పైన పేర్కొన్న ప్రకటనలను అనుసరించి కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.

A) i, iii, iv B) i, ii, iv C) ii, iii, iv D) i, ii, iii

9. 'తులనాత్మక పరిశీలనం – నవలా ప్రక్రియ' గ్రంథ రచయిత్రి.

A) డి. విద్యేశ్వరి B) రావి ప్రేమలత

C) కాత్యాయిని విద్మహే D) సి. ఆనందరామం

10. 'కావ్యజనిత భూమి' అని తిక్కనను పేర్కొన్నవారు.

A) మంచెన B) మారన C) కేతన D) నాచన సోమన

11. ప్రద్యుమ్నుడు ప్రభావతిని చేరటానికి ధరించిన మాయారూపం.

A) హంస B) సోదెమ్మ

C) మాయాయతి D) తుమ్మెద

12. "విమర్శ మార్గాన్ని బాహిర జగత్తు నుండి అంతర జగత్తుకు కొనిపోయిన ప్రథమాంధ్ర విమర్శన గ్రంథం కవిత్వతత్వ విచారం" అని కట్టమంచి వారి గ్రంథాన్ని వ్యాఖ్యానించిందెవరు?

A) పింగళి లక్ష్మీకాంతం B) చాగంటి శేషయ్య

C) రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ D) నండూరి బంగారయ్య

13. జతపరచండి.

i) గురజాల a) కాటమరాజు

ii) నెల్లూరు b) మలిదేవుడు

iii) కల్యాణగిరి c) నలగాముడు

iv) మాచెర్ల d) నల్లసిద్ధిరాజు

A) i. (a) ii. (b) iii. (d) iv. (c) B) i. (b) ii. (a) iii. (c) iv. (d)

C) i. (c) ii. (d) iii. (a) iv. (b) D) i. (d) ii. (c) iii. (b) iv. (a)

14. "Folk lore of Andhra Pradesh" అనే ఆంగ్ల గ్రంథాన్ని రాసింది ఎవరు?

A) టి. వి. సుబ్బారావు B) బి. రామరాజు

C) రిచర్డ్ ఎం. డార్సన్ D) జి. యస్. మోహన్

15. 'అనురాధలో అడిగినంత పంట' అనేది దేనికి సమంధించినది?

A) పొడుపుకథ B) నానుడి C) జాతీయం D) సామెత

16. సిద్ధాంత వ్యాస రచనలో పరిశోధకుని శైలి ఏ విధంగా ఉండాలి?

A) ఆత్మాశ్రయం B) వస్త్వాశ్రయం

C) అన్యాశ్రయం D) అనుభవాశ్రయం

17. 'పద్య ప్రక్రియ – వస్తు వైవిధ్యం (1991-2000)' అన్న అంశంపై పరిశోధన చేసినవారు?

A) మేడసాని మోహన్ B) రాళ్ళబండి కవితాప్రసాద్

C) కె. వి. రమణాచారి D) మాడుగుల నాగఫణిశర్మ

18. 'పరిశోధన విధానం – సిద్ధాంత గ్రంథ రచన' రచయిత?

A) పులికొండ సుబ్బాచారి B) ఆర్.వి.యస్. సుందరం

C) గంగిశెట్టి లక్ష్మీనారాయణ D) పి. సత్యనారాయణ

19. (ని) కుంతకుడు వక్రోక్తి జీవితం అనే గ్రంథాన్ని రచించాడు.

(హే) భామహుడు వక్రోక్తియే సర్వాలంకారాలకు బీజం అని అన్నాడు కాబట్టి.

A) (ని) సరికాదు, (హే) సరైనది B) (ని), (హే) రెండూ సరైనవి

C) (ని) సరైనది, (హే) సరికాదు D) (ని), (హే) రెండూ సరికావు

20. 'ప్రశ్నావళి పద్ధతి'లో సమాచార సేకరణ వలన ప్రయోజనాలు ఏవి?

i) ధనవ్యయం తక్కువ ii) నిరక్షరాస్యులతో నిర్వహించవచ్చు

iii) సమాచారానికి ప్రామాణికత అధికం iv) తక్కువ కాలంలో ఎక్కువ సమాచారం

A) i, ii B) i, iv C) i, iii D) ii, iv

21. పరిశోధనలో సమర్పించే సిద్ధాంత వ్యాసాలు ఏ విధమైన నివేదికలు అవుతాయి.

A) సాంకేతిక నివేదికలు B) సులభ నివేదికలు

C) మౌఖిక నివేదికలు D) అధికారిక నివేదికలు

22. 'అనంతపురం జిల్లా గ్రామ నామాలు' మీద పరిశోధన చేసినవారు?

A) ద్వానా శాస్త్రి B) కేతు విశ్వనాథరెడ్డి

C) యార్లగడ్డ బాలగంగాధరరావు D) జి.ఎన్. రెడ్డి

23. 'గాథాసప్తశతిలో తెలుగు పదాలు' గ్రంథ రచయిత.

A) కోరాడ మహాదేవశాస్త్రి B) తిరుమల రామచంద్ర

C) గంటిజోగి సోమయాజి D) చిలుకూరి నారాయణరావు

4-77

24. సరైన వరుసను గుర్తించండి.

A) నిరుక్తం, అష్టాధ్యాయి, వార్తికాలు, మహాభాష్యం

B) అష్టాధ్యాయి, నిరుక్తం, వార్తికాలు, మహాభాష్యం

C) వార్తికాలు, మహాభాష్యం, అష్టాధ్యాయి, నిరుక్తం

D) మహాభాష్యం, నిరుక్తం, వార్తికాలు, అష్టాధ్యాయి

25. షేక్స్ పియర్, కాళిదాసులపై తులనాత్మక పరిశీలన చేసిన 'నవరస తరంగిణి' గ్రంథ రచయిత.

A) తిరుపతి వేంకట శాస్త్రి | B) వేటూరి ప్రభాకరశాస్త్రి

C) శ్రీపాద గోపాలకృష్ణమూర్తి | D) ఆదిభట్ల నారాయణ దాసు

26. సరైన జతలను గుర్తించండి.

i) తెలుగు సాహిత్యంలో దేశికవితలు — a) రావూరి దొరస్వామి

ii) తెలుగులో తిట్టు కవిత్వము — b) ఆర్.వి.ఎస్. సుందరం

iii) తెలుగు సాహిత్యముపై ఉర్దూ ప్రభావము — c) గిడుగు సీతాపతి

iv) తెలుగు భాషలోని ఛందో రీతులు — d) కె. గోపాలకృష్ణారావు

A) i. (c) ii. (d) iii. (a) iv. (b) | B) i. (b) ii. (a) iii. (c) iv. (d)

C) i. (b) ii. (a) iii. (d) iv. (c) | D) i. (d) ii. (c) iii. (b) iv. (a)

27. భాషోత్పత్తి క్రమము – భాషా చరితము, భాషా చారిత్రక వ్యాసములు గ్రంథాల రచయిత?

A) కోరాడ రామకృష్ణయ్య | B) భద్రిరాజు కృష్ణమూర్తి

C) కోరాడ రామచంద్ర | D) కోరాడ నాగేశ్వరరావు

28. 'ఆంధ్ర వాఙ్మయ సూచిక' గ్రంథాన్ని ప్రకటించిన సంస్థ.

A) విజ్ఞానచంద్రికా గ్రంథ మండలి | B) ఆంధ్ర చంద్రికా గ్రంథమాల

C) ఆంధ్ర గ్రంథమాల | D) దేశోద్ధారక గ్రంథమాల

29. '100 Years of Telugu Literary Criticism' గ్రంథకర్త.

A) వడలి మందేశ్వరరావు
B) ఎస్వీ రామారావు
C) వెల్చేరు నారాయణరావు
D) ముదిగొండ వీరభద్రయ్య

30. సాక్షి వ్యాసాలు ప్రచురితమైన పత్రిక

A) చింతామణి B) వివేకవర్ధిని C) కృష్ణా పత్రిక D) సువర్ణలేఖ

31. "కామవల్లీ మహాలక్ష్మీ కైటభారి వలపు బాదుచు వచ్చె జక్కుల పురంధ్రి" అని యక్షగాన ప్రసక్తి గల గ్రంథం?

A) క్రీడాభిరామం
B) పండితారాధ్య చరిత్ర
C) పల్నాటివీర చరిత్ర
D) బసవ పురాణం

32. రిచర్డ్ ఎం. డార్సన్ చేసిన జానపద విజ్ఞాన వర్గీకరణ క్రమం

i) జానపద కళలు (Folk Arts)

ii) వస్తు సంస్కృతి లేదా భౌతిక సంస్కృతి (Material culture)

iii) మౌఖిక జానపద విజ్ఞానం (Oral folk lore)

iv) సాంఘిక జానపద ఆచారం (Social Folk Custom)

A) ii, i, iii, iv
B) i, ii, iii, iv
C) iii, iv, i, ii
D) iv, iii, ii, i

33. Ticket అనే ఇంగ్లీషు మాటను తెలుగులో 'టికెట్' అని రాయడాన్ని ఏమంటారు?

A) Translation
B) Transliteration
C) Transcription
D) Trans creation

34. 'తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము' అనే అంశంపై విశేషమైన పరిశోధన చేసిన వారు?

A) కొత్తపల్లి వీరభద్రరావు
B) జి. వి. సుబ్రహ్మణ్యం
C) కె. కె. రంగనాథాచార్యులు
D) రవ్వా శ్రీహరి

35. శూద్రకవి శుభమూర్తి వసుచరిత్ర వైశిష్ట్యం విమర్శా గ్రంథ రచయిత?

A) రాచపాళెం చంద్రశేఖర రెడ్డి B) సొదుం రామ్మోహన్

C) కొలకలూరి ఇనాక్ D) కొడవటిగంటి కుటుంబరావు

## PART – B

36. 'ఆంధ్ర కవిత్వ చరిత్ర' గ్రంథకర్త?

A) బసవరాజు అప్పారావు B) వేటూరి ప్రభాకరశాస్త్రి

C) శ్రీపాద గోపాలకృష్ణమూర్తి D) కల్లూరి వేంకట నారాయణ

37. 2020 లో 'ఆటా' నవలల పోటీలో మొదటి బహుమతి పొందిన 'మనోధర్మ పరాగం' నవలా రచయిత.

A) ఉణుదుర్తి సుధాకర్ B) మధురాంతకం నరేంద్ర

C) శీలా వీర్రాజు D) సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

38. కింది ప్రకటనలను గమనించండి.

i) చేకూరి రామారావు ఒక భాషాశాస్త్రవేత్తే. కానీ, సాహిత్య విమర్శను కూడా విస్తృతంగానే రాశాడు.

ii) చేకూరి రామారావు సాహిత్య విమర్శలో వచ్చినంత పేరు భాషాశాస్త్రంలో రాలేదు. అందువల్ల ఆయన సాహిత్య విమర్శలోకి వచ్చాడు.

iii) చేరాతలు పేరుతో ఒక పత్రిక చేరాను సాహిత్య విమర్శను రాయమనడం వల్ల ఆయన భాషాశాస్త్రాన్ని కొన్నాళ్ళపాటు పక్కన పెట్టి సాహిత్య విమర్శను రాశాడు.

iv) చేరాతలులో సాహిత్యాన్ని చేరా భాషాశాస్త్ర దృష్టితో వివరించి సాహిత్య విమర్శకు అదనపు విలువను కలిగించాడు.

పైన పేర్కొన్న ప్రకటనలను అనుసరించి కింది వాటిలో సరైన సమాధానాన్ని గుర్తించండి.

A) i, iv B) ii, iii C) i, ii D) ii, iv

39. 'కన్యాశుల్కం బీభత్స రస ప్రధానమైన విషాదాంత నాటకం' అని అన్నదెవరు?

A) నారాయణబాబు B) ఆరుద్ర

C) శ్రీశ్రీ D) గురజాడ

40. పుట్టుక ఆధారంగా సరైన లిపుల వరుసను గుర్తించండి.

A) లాటిన్, ఈజిప్షియన్, గ్రీకు, పశ్చిమ సెమెటిక్

B) ఈజిప్షియన్, పశ్చిమ సెమెటిక్, గ్రీకు, లాటిన్

C) ఈజిప్షియన్, గ్రీకు, లాటిన్, పశ్చిమ సెమెటిక్

D) ఈజిప్షియన్, లాటిన్, గ్రీకు, పశ్చిమ సెమెటిక్

41. "తులసి ఇంట నుంచు వార్ని

తులసి పూజ చేయు వార్ని

తులసి యందు భక్తి యుంచి కొలుచు వారినీ" అను జానపద గేయంలో గల ఛందస్సు ఏది?

A) త్రిపద B) వార్ధక షట్పద C) రగడ D) భోగషట్పద

42. ఈ అంశాలను గమనించండి. వీటిలో ఏవి సరైనవి?

i) కవిత్రయం రచనలలో వైరి సమాసాలు ఎక్కువ.

ii) వ్యవహార భాషలో వైరి సమాసాలు ఎక్కువగా ఉంటాయి.

iii) నన్నెచోడుని రచనలలో వైరి సమాసాలు ఎక్కువ.

iv) రాగదీవియలు, వీరమద్దెలలు... అనేవి వైరి సమాసాలు.

A) i, ii, iii B) ii, iii, iv C) i, ii, iv D) i, ii

43. మల్లంపల్లి సోమశేఖరశర్మ అంకితం పొందని గ్రంథం?

A) ఆంధ్ర ప్రశస్తి B) మన లిపి పుట్టుపుర్వోత్తరాలు

C) ఆంధ్రుల సాంఘిక చరిత్ర D) కర్పూర వసంతరాయలు

44. ఆమె ఈ ఊరికి కొత్త – అన్న వాక్యంలో "కొత్త"?

A) నామం B) క్రియ C) అవ్యయం D) విశేషణం

45. 'మహా మండలేశ్వర' బిరుదు గల రాజులు.

A) వాకాటక రాజులు
B) కాకతీయరాజులు
C) సాతవాహన రాజులు
D) రెడ్డి రాజులు

46. 'తెలంగాణ కథకులు – కథన రీతులు' గ్రంథ రచయిత.

A) బి.ఎస్. రాములు
B) బి.వి.ఎన్. స్వామి
C) కె.పి. అశోక్ కుమార్
D) వేముల ఎల్లయ్య

47. లిఖిత సంప్రదాయానికి, మౌఖిక సంప్రదాయానికి వారధి కట్టిన మొదటి కవి ఎవరు?

A) నన్నయ B) నాచన సోమన C) పాల్కురికి సోమనాథుడు D) నన్నెచోడుడు

48. బ్రాహుయీ భాష ఏ ద్రావిడ ఉపకుటుంబానికి చెందినది?

A) దక్షిణ B) ఉత్తర C) మధ్య D) దక్షిణ మధ్య

49. 'ఎల్లప్ప జెట్టి' పాత్ర గల తెలుగు నవల.

A) శప్తభూమి B) వొయినం C) పునరావాసం D) పంచమం

50. సలీం రచన కానిది.

A) మాయ జలతారు
B) దూదిపింజలు
C) బహుళ
D) ఎడారిపూలు

51. స్త్రీవాద నేపథ్యం గల 'గోవు' కథా రచయిత్రి

A) పి. సత్యవతి B) ఓల్గా C) జాజుల గౌరి D) జూపాక సుభద్ర

52. 'జయ జయ అంబేద్కర' దళిత గీత రచయిత.

A) కొలకలూరి ఇనాక్
B) గూడ అంజయ్య
C) బన్న ఐలయ్య
D) బోయి భీమన్న

53. నిరాశావాదానికి ఉదాహరణగా నిలిచే రచనలు

i) సినీవాలీ ii) నూతిలో గొంతుకలు iii) తెలంగాణ iv) అగ్నివీణ

A) i, iii B) ii, iii C) i, ii D) i, iv

54. 'గనుమ' వ్యాస సంపుటి రచయిత.

A) సుంకిరెడ్డి నారాయణ రెడ్డి B) అల్లం నారాయణ

C) కాసుల ప్రతాపరెడ్డి D) కాలువ మల్లయ్య

55. సంగీతం ఈ వేదం నుండి పుట్టిందని చెబుతారు.

A) ఋగ్వేదం B) యజుర్వేదం C) సామవేదం D) అధర్వణవేదంతో

56. ఉత్తరరామ చరితము నాటకంలో రసము.

A) వీర B) కరుణ C) శృంగార D) శాంత

57. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ రచనలలో పద్య కావ్యాలను గుర్తించండి?

i) తారాదేవి ii) మీరాబాయి iii) లీలాదేవి iv) వేమన

A) i, iii B) ii, iii C) i, iv D) i, ii

58. కిందివాటిలో లఘు యకారంతో కూడిన పదం

A) యజ్ఞము B) హరియతడు C) కాయ D) భయము

59. 'నెలతాల్పు' ఏ సమాసం?

A) షష్ఠీ తత్పురుష సమాసం B) బహువ్రీహి సమాసం

C) ద్వితీయా తత్పురుష సమాసం D) తృతీయా తత్పురుష సమాసం

60. బాల వ్యాకరణాన్ని అనుసరించి 'సంయోగము' అంటే?

A) రెండు వేర్వేరు హల్లులు కలయిక B) ఒకే హల్లు రెండు మార్లు వచ్చుట

C) హల్లు, అచ్చుల కలయిక D) రెండు అచ్చుల కలయిక

61. 'అజచరిత్ర' అనే ప్రౌఢ ప్రబంధాన్ని రచించిన కవి?

A) మండపాక పార్వతీశ్వరశాస్త్రి
B) కొక్కొండ వెంకటరత్నం పంతులు
C) సూర్య ప్రకాశకవి
D) మతుకుపల్లి నృసింహకవి

62. "శిశువుకు దక్కని స్తన్యంలాగ ప్రవహిస్తున్నాయి గోదావరి నీళ్ళు" అన్నదెవరు?

A) జ్వాలాముఖి
B) నగ్నముని
C) శ్రీరంగం శ్రీనివాసరావు
D) శ్రీరంగం నారాయణబాబు

63. డబ్బింగ్ సినిమాలోని సబ్ టైటిల్స్ ఏ అనువాద రకం కింద వస్తుంది?

A) Intra-lingual translation
B) Inter-semiotic translation
C) Inter-lingual translation
D) Inter-textual translation

64. గీతాంజలి రచించిన కథా సంపుటాలను గుర్తించండి?

i) బచ్చేదాని
ii) అవ్వతోడు గిది తెలంగాణ
iii) పహచాన్
iv) రాజుకోడి

A) i, iii
B) ii, iii
C) i, iv
D) i, ii

65. త్రిపురనేని గోపీచంద్ నాటికలను గుర్తించండి?

i) శాంతి
ii) కాల ప్రవాహం
iii) తత్వమసి
iv) గొయ్యి

A) i, iii
B) ii, iii
C) i, iv
D) i, ii

66. 'రష్యాలో స్నేహయాత్ర' పేరుతో యాత్రాచరిత్రను రాసింది?

A) మాలతీ చందూర్
B) ఎన్. గోపి
C) నాయని కృష్ణకుమారి
D) వాసా ప్రభావతి

67. నవలల ప్రచురణ కాల క్రమం.

A) జానకి విముక్తి, అహల్య, రేగడి విత్తులు, కన్నీటి కెరటాల వెన్నెల

B) అహల్య, రేగడి విత్తులు, కన్నీటి కెరటాల వెన్నెల, జానకి విముక్తి

C) కన్నీటి కెరటాల వెన్నెల, రేగడి విత్తులు, జానకి విముక్తి, అహల్య

D) రేగడి విత్తులు, కన్నీటి కెరటాల వెన్నెల, అహల్య, జానకి విముక్తి

68. నీటి సమస్యను చిత్రిస్తూ మధురాంతకం మహేంద్ర రచించిన నవల ఏది?

A) మూగవాని పిల్లనగ్రోవి
B) పొత్తుల బావి
C) స్వర్గసీమకు స్వాగతం
D) ముని కన్నడి సేద్యం

69. 'మేఘ రాజి రాజిల్లె' లోని అలంకారం గుర్తించండి.

A) ఛేకానుప్రాస
B) లాటానుప్రాస
C) రూపకం
D) ఉత్ప్రేక్ష

70. కవిరాజవిరాజితం వృత్త ఛందస్సులో 'జ' గణాలెన్ని?

A) 4 B) 5 C) 6 D) 7

# University of Hyderabad
## Entrance Examinations, JAN - 2021

School/Department/Centre : Humanities/Telugu
Course/Subject/Code : Ph.D. / Telugu

| Q. No. | Answer | Q. No. | Answer | Q. No. | Answer | Q. No. | Answer |
|---|---|---|---|---|---|---|---|
| 1 | C | 26 | C | 51 | A | 76 | |
| 2 | A | 27 | A | 52 | D | 77 | |
| 3 | D | 28 | C | 53 | C | 78 | |
| 4 | A | 29 | A | 54 | A | 79 | |
| 5 | B | 30 | D | 55 | C | 80 | |
| 6 | B | 31 | A | 56 | B | 81 | |
| 7 | D | 32 | C | 57 | D | 82 | |
| 8 | B | 33 | B | 58 | B | 83 | |
| 9 | D | 34 | A | 59 | C | 84 | |
| 10 | C | 35 | C | 60 | A | 85 | |
| 11 | D | 36 | A | 61 | D | 86 | |
| 12 | A | 37 | B | 62 | C | 87 | |
| 13 | C | 38 | A | 63 | B | 88 | |
| 14 | B | 39 | C | 64 | A | 89 | |
| 15 | D | 40 | B | 65 | B | 90 | |
| 16 | B | 41 | D | 66 | D | 91 | |
| 17 | C | 42 | B | 67 | A | 92 | |
| 18 | A | 43 | C | 68 | C | 93 | |
| 19 | C | 44 | A | 69 | A | 94 | |
| 20 | B | 45 | B | 70 | C | 95 | |
| 21 | A | 46 | A | 71 | | 96 | |
| 22 | C | 47 | C | 72 | | 97 | |
| 23 | B | 48 | B | 73 | | 98 | |
| 24 | A | 49 | A | 74 | | 99 | |
| 25 | D | 50 | C | 75 | | 100 | |

Note/Remarks:

25.1.2021

Signature
School/Department/Centre

Head
Department of Telugu
University of Hyderabad
Hyderabad-500 046